క్షణికావేశంలో
మనిషిలోని
రాక్షసుడు
విజృంభిస్తే
నష్టం ఎవరికి?

కె.ఆర్.కె.
మోహన్
కథ

# జగన్నాథ రథచక్రాలు

జగన్నాథస్వామి రథోత్సవం రంగరంగ వైభవంగా జరుగుతోంది. వేలాది మంది భక్తులు "జై జగన్నాథ్" అంటూ భక్తిపారవశ్యంతో కీర్తిస్తూ ఊగిపోతున్నారు. స్వామి వారి రథాన్ని బంతిపూలతో అలంకరించారు. "బంతి పూలరథం" అంటే అలాగే ఉంటుం దనిపిస్తోంది. రథం మీదున్న ఉత్సవ మూర్తులన్నీ రకరకాల అలంకారాలు చేశారు. రథానికి బలమైన పొడవాటి మోకులను కట్టారు.

సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది. శీతాకాలం పొద్దేమో మసక చీకట్లు అలముకుంటున్నాయి. రథోత్సవం సమీపించేసరికి జన సమూహం లక్షల సంఖ్యలోకి జారింది. "జై జగన్నాథ్" అన్న నినాదాలతో రథం భారంగా కదిలింది. రథానికున్న కొయ్యచక్రాలు కిర్రుమంటూ భారంగా కదిలాయి. భక్తులు శక్తిని కూడగట్టుకుని "జై జగన్నాథ్" అంటూ రథానికి కట్టిన మోకులను లాగడం ప్రారంభించారు. రథానికి అమర్చిన విద్యుద్దీపాల కాంతులు కళ్ళు మిరుమిట్లు గొలుపుతున్నాయి. ఆ జనసముద్రంలో రథం కదులుతుంటే వెలుగుకొండ కదిలివస్తున్నట్లుగా ఉంది. నల్లని నీటిమీద వయ్యారంగా సాగుతున్న రాజహంసలాగా కదులుతోంది రథం.

రథం మీదున్న ఉత్సవ విగ్రహాలముందు ఒక ప్రక్కగా నిలబడి వీవనతో విగ్రహాలను విసురుతున్నాడు పూజారి. విగ్రహాలకి ఇరుప్రక్కలా ఆలయ పెద్దలు కూర్చుని ఉన్నారు. రథం అడుగడుగునా ఆగుతూ



సాగుతోంది. ఆగినప్పుడల్లా ఇరుప్రక్కలా ఇళ్లలోని వారు పళ్ళాలలో కొబ్బరికాయలు, పూలు, కర్పూరం, అగరువత్తులు, ఇతర కానుకలు పెట్టి స్వామివారికి అర్పిస్తున్నారు. పిల్లపూజారి వాటిని అందుకుంటూ పెద్దపూజారికి అందిస్తున్నాడు. ఆయన వాటిని స్వామికి నివేదించి తిరిగి ఆ భక్తులకు అందజేస్తున్నాడు. స్వామివారికి కానుకలు

ఇస్తే తమ జన్మ ధన్యమైనట్లు భావిస్తున్నారు భక్తులు.

చీకటి ముదిరింది. జనంలో ఎక్కువ మంది వచ్చింది భక్తికంటే రక్తికోసం. పోలీసు బందోబస్తు ఎంతగా ఉన్నా జనంలో తోసుకోవడం, నెట్టుకోవడం ఎక్కువైంది. ఇనుపముక్క అయిస్కాంతంవైపు జరిగేటట్లు జనం తోపుడు ఆడవారివైపు ఎక్కువయింది.

మాధవరావుగారికి సంఘంలో మంచిపేరు ప్రతిష్ఠా ఉన్నాయి. ఉన్నత ఉద్యోగం చేస్తున్న ఆయన నిష్పక్షపాతంగా ఉంటాడని ప్రతీతి. దబ్బపండు ఛాయ, నల్లనిజుట్టు నత్తయిన మీసకట్టు గ్లాస్కోపంచె, తెల్లలాల్చీ, జరీ అంచుకండువా, ఈ ఆహార్యంతో వయసు మీరినా, అందంగా ఆకర్షణీయంగా ఉండటమే కాక చూసేవారికి ఆయన పట్ల గౌరవభావం కలుగుతుంది. ఆయన కూడా తిరణాళ్ళకి వచ్చారు. రోడ్డుకి ఒక ప్రక్కన మంచొని ఆసక్తితో ఉత్సవాన్ని చూడసాగారు. అయితే అక్కడిమంచి రథం స్పష్టంగా కనిపించకపోవడంతో, ఇంకొంచెం ముందుకి వెళ్ళి జనప్రవాహంలోకి దిగారు. ఆపై జనాన్ని నెట్టుకుంటూ, పీల్చుకుంటూ ముందుకి సాగారు. అటువైపే జనం తోపిడి ఎక్కువగా ఉంది.

ఇంతలో ఒక జన తరంగం వెనకాలనుంచి ఉవ్వెత్తుగా వచ్చి మాధవ రావుగారిని బలంగా ఆడవాళ్ళవైపు నెట్టింది. అప్పటికే అక్కడ చాలామంది కుర్రకార్లూ, పెద్దవాళ్ళూ కూడా ఆడవారిమీదపడి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఆడవారి అరుపులు జనం గోలలో కలిసిపోతున్నాయి. అదే సమయంలో వీధి దీపాలు ఉన్నట్లుండి ఆరి పోయాయి. ఆడవారి వైపునుంచి భయంతో కేకలు, మగవారివైపు నుంచి గోల ఉవ్వెత్తుగా వినిపించసాగాయి. అదను దొరికిందే తడవుగా మగవారు ఆడవారిమీద పడి పిల్లాపెద్దా ముసలీ ముతకా అన్న తేడా లేకుండా చిత్తంవచ్చినట్లు అడ్డూ అదుపూ లేకుండా పరమ అసభ్యంగా అతి హేయంగా నీచాతినీచంగా ప్రవర్తించసాగారు.

ఆ క్షణంలో పరమ సౌజన్యమూర్తి అయిన మాధవరావుగారిలోని దానవుడు మేల్కొన్నాడు. గడచిపోయిన యవ్వనం కోడెనాగులాగా బుసలు కొట్టింది. పట్టరాని ఆవేశంతో పరవళ్ళు తొక్కే ఉత్సాహంతో పట్టు వదిలించుకొన్న భూతంలాగా ఆయన జనంలో జొరబడి, ఆడవారితో అతి హేయంగా విజృంభించి ప్రవర్తించసాగారు.

కొద్ది నిమిషాలలోనే దీపాలు తిరిగి వెలిగాయి. అయినా విచక్షణా జ్ఞానం లోపించి విశృంఖలంగా ప్రవర్తిస్తున్న రసికాగ్రేసరులకు ఆ విషయమే పట్టలేదు. వారి ధోరణిలోనే వారు మునిగిపోయి ఉన్నారు. లైట్లు పోవ డంతో త్రుటికాలం ఏమి చేయాలో తోచక ఇంగుతిన్న పోలీసులు, దీపాలు రాగానే తెప్పరిల్లారు. అదుపుతప్పి ప్రవర్తిస్తున్న జనాన్ని అదుపు చేయడానికి లాఠీలతో తరమడం మొదలుపెట్టారు. పోలీసులు తరుముతుంటే జనం అటూ ఇటూ కంగారుగా పరుగులు తీయడం ప్రారంభించారు. జనంలో కేకలు ఎక్కువ

య్యాయి. ఆడవాళ్ళు, పిల్లల సంగతి చెప్పనే అక్కరలేదు. నిమిషంలో ఆ ప్రాంతం రణరంగంగా మారిపోయింది. రథం ఉన్నచోటే ఉండిపోయింది. మొకులు లాగే భక్తులు ప్రబతుకుజీవుడా అంటూ పారిపోయారు. రథంమీదున్న పూజారి ఇతరులూ భయంతో బిగుసుకుపోయారు. శత్రువును చూసి భయపడి గూటిలో ఒదిగి కూర్చునే గువ్వలాగా రథం లోపలికిపోయి ముడుచుకు కూర్చున్నారు.

పది నిమిషాలలో జనాన్ని అదుపులోకి తీసుకురాగిలగారు పోలీసులు. అయితే ప్రళయం వికటట్టాహాసం చేయడానికి పది నిమిషాలు చాలు. అటు తర్వాత యుగాంత ప్రళయం తర్వాత యుగసంధిలాగా, తుఫాను తర్వాత ప్రశాంతతవలె తిరిగి శాంతి అలముకుంది. రెట్టించిన జాగ్రత్తతో పోలీసులు కాపలా కాయగా తిరిగి రథం ముందుకు సాగిపోయింది. ఈసారి జనంలో ఒక విధమైన మౌనం చోటు చేసుకుంది. అప్పటివరకు జనారణ్యంగా కనిపించిన ఆ ప్రదేశం, నిర్జనావాసంగా మారిపోయింది. పోలీసుల చాకచక్యంవల్ల, ప్రజల సహకారం వల్లా ఆ ఊరేగింపు యుద్ధరంగంగా మారకుండా ఆగిపోయింది.

పోలీసులు జనాన్ని తరుముతున్నపుడు వారు ఎటు అవకాశం ఉంటే అటు పరుగెత్తారు. ఆ ప్రాంతంలో ఒక పెద్ద కాంపౌండ్ ఉంది. దానిమధ్య ఒక పాడుబడ్డ బంగళా. కాంపౌండ్ చుట్టూ ముళ్ళకంచె ఉండంతో ఆ బంగళా ఉన్న కాంపౌండ్‌లోకి ఎవరు పరుగెత్తలేదు. బంగళా దగ్గరికి వెళ్ళడానికి ముళ్ళకంచె మధ్యన ఒక ఇరుకు త్రోవ ఉంది. అక్కడ దోవ ఉన్నట్లు తెలిసినవాళ్ళే అందులోంచి వెళ్ళగలరు. జనం ఆత్మరక్షణ ప్రయత్నంలో దొరికిన దోవని పుచ్చుకొని పారిపోతున్న సమయంలో నలుగురు యువకులు ఒక యువతిని బలాత్కారంగా ఆ పాడుబడ్డ బంగళా లోకి లాక్కుని పోసాగారు. కంగారులో ఆ విషయం గమనించిన వారెవరూ లేరు. గమనించినా ఎవరి గోలలో వారుండటంతో ఆ విషయం పట్టించుకొన్నవారు లేరు. అపహోయంగా ఆర్తనాదాలు చేస్తున్న ఆ అబల



జోకుల్రావ్

కొంతమంది మాట్లాడే ప్రతి మాటా... సరదాగా 'జోక్' చెప్పినట్లుగానే ఉంటుంది... అయితే... పెరూకు చెందిన ఫెలిపే కార్‌బోనెల్‌ను మాత్రం మనం 'ప్రపంచ జోకుల్రావ్'గా పిల్చుకోవచ్చు! ఎందుకంటే ఈ మధ్యనే ఆయన 48 గంటల పాటు ఏకబిగిన ఆపకుండా "జోకు"లు చెప్పి ప్రపంచ రికార్డును సృష్టించాడు. 55 సంవత్సరాల కార్‌బొనెల్ 1987లో అమెరికాకు చెందిన టింబెస్‌కర్ సృష్టించిన రికార్డును ఇప్పుడు బద్దలుకొట్టినట్లయింది! ఆర్ ది బెస్ట్ జోకుల్రావ్!

జూపిటర్.

గోడు ఎవరికీ వినిపించలేదు.

ఆత్మరక్షణ కోసం పరుగు అందుకున్న మాధవరావుగారి కంట ఈ దృశ్యం పడింది. వెంటనే ఆయన నెమ్మదిగా వారిని అనుసరించసాగాడు. ఆ యువతిని వారు బంగళా వెనుకవైపున ఉన్న వసారాలోకి తీసుకువెళ్ళిన విషయం గ్రహించడానికి ఆయనకి ఎక్కువ సేపు పట్టలేదు. నెమ్మదిగా పిల్లిలాగా చప్పుడు చేయకుండా అక్కడికి చేరుకున్నాడాయన. అక్కడ జరుగుతున్న దారుణాన్ని చూసి క్షణంసేపు చలించిపోయాడు. ఆ యువతిని ఇద్దరు నేలమీద పడుకోబెట్టి బలంగా పట్టుకొనివుంటే మూడవ వ్యక్తి తన రాక్షస కామాన్ని తీర్చుకుంటున్నాడు. అదంతా మౌనంగా చూసి ఆనందిస్తున్న నాలుగో వ్యక్తి మూడో వ్యక్తి పని పూర్తి కాగానే తన వంతు తీర్చుకోసాగాడు. ఆ యువతి బాధగా మూలుగుతోంది. భయంతో ఏడుస్తోంది. వదిలిపెట్టమని గోలపెడ్తోంది. కాని అది అరణ్య రోదనమే అయింది. తాను ఏమి చేయాలా అని ఏమి చేయాగలనని మనసులోనే వితర్కించుకోసాగాడు మాధవరావుగారు. తాను ఒంటరివాడు. నలుగురు యవ్వనంలో వున్న దృఢకాయుల్ని ఎదుర్కోలేడు. రోడ్డుమీదకి వెళ్ళి నలుగుర్నీ కేకేసుకువస్తేనో! కానీ ఎవరి గోలలో వారున్న ఆ సమయంలో తన మాటల్ని ఎవరు పట్టించుకుంటారు. పైగా నలుగురికీ తెలిసిన తనను వారు గుర్తుపట్టి ఇక్కడెందుకున్నావని నిగ్గదీస్తే ఏమి చెప్పాలి! ఈ ఆలోచనలతో సతమత మవుతున్న సమయంలో మిగిలిన ఇద్దరూ తమ పని పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత ఏమీ ఎరగనట్లు బట్టలు దులుపుకుని అందరూ చీకట్లోకి జారుకున్నారు.

మాధవరావుగారు నెమ్మదిగా ఆ యువతి దగ్గరకు వెళ్ళారు. ఆమె బాధగా మూలుగుతోంది. కళ్ళు మూసుకునే ఉంది.

ఆయన అటూ ఇటూ చూశాడు. ఎవ్వరూ కనిపించలేదు. అంతసేపూ నలుగురు ఆమెను అనుభవిస్తున్న దృశ్యం చూసేసరికి ఆవేశాన్ని ఆపుకోలేక పోయాడాయన. ఆయనలోని మానవత్వం ముఖం చూపలేక మరుగున దాక్కుంది. ఆయనలోని దానవుడు వికటాట్టహాసం చేస్తూ పైకిలేచాడు. అసహాయురాలైన ఆమె పైబడి విజృంభించాడు.

మరికొంచెం సేపట్లో ఆ యువతి మూలుగుకూడా ఆగిపోయింది. ఆమెకి స్పృహ తప్పిందో తెలీదు. ఇంకేమైనా జరిగిందో తెలీదు. అచేతనంగా ఉండిపోయింది.

ఆవేశం చల్లారగానే మాధవరావుగారిలోని మానవుడు మరుగునుంచి బయటపడ్డాడు. ఆ మానవుని చూచి దానవుడు భయపడి పారిపోయాడు. తానుచేసిన పని ఏమిటో ఆయనకి అర్థం అయింది. తనమీద తనకే అసహ్యం వేసింది. ఎంతో నియమ నిష్ఠలతో వుండే తాను ఆ విధంగా దిగజారిపోవడంతో మనసు క్షోభించింది. ఆ యువతికి ఏమైందో సన్న దిగులు పట్టుకొంది. ఆమెని రక్షించాలన్న ఆరాటం ప్రబలింది. ఆమెని అక్కడే వ

దిలేస్తే దిక్కూ మొక్కూ లేక నిక్కష్టపు చావు వస్తుందేమోనన్న భయంవేసింది. ఆమెను తీసుకువెళ్ళి కనీసం రోడ్డు ప్రక్కగానన్నా పడుకోబెడ్తే ఎవరైనా చూసి రక్షిస్తారనిపించింది. వెంటనే ఆ యువతి దేహాన్ని భుజాన వేసుకొని రోడ్ వైపు బయలుదేరాడు. రోడ్డును సమీపిస్తుందడగా, ఎదురుగా ఎవరో తూలుతూ వస్తున్నట్లు కనిపించింది. దాంతో భయంవేసి ఆ దేహాన్ని అక్కడే నేలమీద పడుకోబెట్టి చీకట్లోకి పారిపోయాడు మాధవరావుగారు.

దూరంగా జగన్నాథ రథచక్రాలు భారంగా కదులుతున్నాయి. దేవునికి అర్పించిన ఎన్నో పూలు వాటికింద పడి నలిగిపోతున్నాయి.

* * *

కోర్టుహాల్ జనంతో కిటకిటలాడుతోంది.

ఆ సమయంలో విచారణకి వచ్చిన కేసు మాధవి అనే 18 సంవత్సరాల యువతిమీద జరిగిన మానభంగం గురించి. సామూహికంగా, పరమదారుణంగా జరిగిన మానభంగం పాపం ఆ అమ్మాయి ప్రాణాలను బలిగొంది. మామూలురేప్ కేసు అయితే అంతటి సంచలనం కలిగించి ఉండేదికాదు. అంతటి ప్రాధాన్యాన్నీ సంతరించుకునేదికాదు. కాని మాధవి కేంద్ర ప్రభుత్వంలో పెద్ద ఆఫీసరుగారి అమ్మాయి. బంధువుల ఇంటికి వచ్చిన వారితో జగన్నాథస్వామి రథోత్సవాన్ని చూడడానికి వెళ్ళింది. లైట్లుపోయిన గడబిడలో పోలీసులు జనాన్ని తరుముతున్న గోలలో ఆమె బంధువులనుంచి తప్పిపోయింది. దగ్గరలో ఒక కాంపౌండ్ కనిపిస్తుంటే భయంతో అందులోకి పారిపోయింది. ఆ సంఘటనే ఆమెని అపరకీయుల పాలబడేసి జీవితానికి



పరమగీతాన్ని పాడించింది. కన్యగానే వుండి జీవితం ఏమిటో ఎరగకుండానే గతించిపోయింది. మొగ్గవిచ్చుకోకముందే రాలిపోయింది.

ప్రభుత్వ న్యాయవాది తన వాదనని మొదలు పెట్టాడు.

"మిలార్డ్ ఇది అత్యంత దారుణమైన హత్య. త్రాగిన మైకంలో ఈ రంగడు ఇంతటి దారుణానికి పాల్పడ్డాడు. పోలీసువారు చూపిన సాక్ష్యాధారాల ప్రకారం ఈ హత్యచేసింది ఇతనేనని నిరూపితమవుతుంది. అందువల్ల ముద్దాయికి ఐ.పి.సి 376 సెక్షన్ క్రింద యావజ్జీవ కారాగార శిక్ష విధించవలసిందిగా కోరుతున్నాను అంటూ విన్నవించాడు.

"రంగడే ఈ హత్యచేశాడనడానికి మీవద్ద ఉన్న ఆధారాలేమిటి?" అని అడిగారు జడ్జీగారు.

"ఆరోజు రథయాత్ర జరుగుతోంది. సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో లైట్లుపోయాయి. దాంతో జనంలో తొక్కిసలాట మొదలయింది. జనాన్ని అదుపుచేయడానికి పోలీసులు లాఠీచార్జీ మొదలుపెట్టారు. దాంతో జనం చెల్లాచెదరయ్యారు. పరాయి ఊరినుంచి వచ్చిన మాధవి భయంతో పాడుబడ్డ బంగళావున్న కాంపౌండ్‌లోకి పరుగెత్తింది. ఆమెను వెన్నంటి వెళ్ళిన ఈ రంగడు ఆమెను దారుణంగా రేప్‌చేశాడు. దాంతో ఆ అమ్మాయి చనిపోయింది. ఆమె శవందగ్గరే రంగడు ఉండగా పోలీస్ వెంకటస్వామి రంగడ్ని పోలీస్ స్టేషన్‌కి పంపించి మాధవిని ఆస్పత్రికి జేర్చాడు. కాని అప్పటికే ఆమె చనిపోయి ఉంది. బలమైన ఈ సాక్ష్యాధారాలవల్ల రంగడే ఈ నేరం చేశాడని నమ్ముతున్నాను." అని కేసు వివరాలు తెలియజేశాడు ప్రభుత్వ న్యాయవాది.

"ఆమె దగ్గర ఉన్నంత మాత్రాన రంగడే నేరం చేశాడని ఎలా అంటారు? పైగా అతను పూర్తి మైకంలో ఉన్నాడంటున్నారు. తప్పతాగిన వ్యక్తి రేప్ చేసి హత్యచేయగలడా?"

"రంగడు పోలీసుకి పాత పరిచయస్థుడే. వాడు పట్టి త్రాగుబోతు, తిరుగుబోతు. ఇంతకు ముందు ఎన్నో కేసులలో ఇరుకున్నాడు.

"కావచ్చు.కాని రంగడే ఆమెని చంపాడని ఎలా అంటారు? అతను ఆమె దగ్గర ఉండటం కాకతాళీయం కావచ్చు. అంతకుముందే ఆమెను ఎవరో చంపి ఉండవచ్చు.లేదా ఆమే చనిపోయి ఉండవచ్చు. ఇంతకీ పోస్టు మార్టం రిపోర్టులో ఏమని ఉంది?"

"కన్యయైన మాధవిని బలవంతంగా మానభంగం చేయడంవల్ల అధిక స్రావం అయినందువల్లా, షాక్‌మూలంగానూ మరణించినట్లు రిపోర్టులో ఉంది. ఆ రాత్రి సుమారు 7–30 ప్రాంతంలో ఆమె చనిపోయి ఉండవచ్చునని ఉంది. ఆ సమయం రంగడిని పోలీసు వెంకటస్వామి పట్టుకున్న సమయంతో సరిపోతోంది. వెంకటస్వామి సాక్ష్యం, మెడికల్ రిపోర్టులు రంగడే ఈ హత్యచేసి ఉండాలన్న బలమైన సాక్ష్యాన్ని ఇస్తున్నాయి."

"రంగడు కేవలం మానభంగం చేసి ఉండవచ్చుగాని హత్యకూడా చేశాడని ఎలా చెప్పగలరు?"

గవర్నమెంట్ ప్లీడర్ బుర్ర గోక్కున్నాడు. కొంచెం తటపటాయించి "రంగడు మానభంగం చేసిన విషయంలో సందేహానికి తావులేదు. ఆ కారణంగా అధిక స్రావమై ఆమె చనిపోయినందువల్ల పరోక్షంగా అతనే ఈ హత్యకు కారణం అనవచ్చు."

"అనుభవజ్ఞులైన న్యాయవాదులు ఇలాగేనా మాట్లాడేది?" అని కొంచెం మందలించి ముద్దాయిని ప్రవేశపెట్టండి" అన్నారు జడ్జీగారు.

ముద్దాయి రంగడు బోనులోకి వచ్చాడు.

"నీమీద మోపబడిన నేరం గురించి విన్నావుగా! దీనికి నీ సంజాయిషీ ఏమిటి?" అని అడిగారు జడ్జీగారు.

"దొరా...నాకేమీ తెలీదు. నేను తాగుబోతుడ్నే. ఆరోజు బాగా తాగిన మాట నిజమే. కాని నేను ఏ పాపం ఎరుగను దొరా అడ్డదారంట పోవచ్చునని కాంపౌండ్లోంచి వెళ్తుంటే కాలికి ఎవరిదో శరీరం తగిలింది. వంగుని చూస్తే ఎవరో అమ్మాయిది. భయంతో అడనే గడ్డకట్టుకుపోయా. ఇంతలో వెనకాలే పోలీసాయనొచ్చి నన్ను పట్టుకున్నాడు. ఆ అమ్మాయిని నేనే చంపానని ఒప్పుకోమన్నారు. నేనే పాపం ఎరగనంటే బాగా కొట్టారు దొరా." అంటూ గొల్లుమన్నాడు రంగడు.

గాలరీలోంచి "దొరా ఆడు తాగుబోతేకాని పానాలు తీసేటోడుకాదు దొరా ఆణ్ణి రచ్చించండి పిల్లాపాపా గలోణ్ణం," అంటూ ఎవరో స్త్రీ గోల పెట్టూ లేచింది.

"ఆర్డర్...ఆర్డర్.." అంటూ బల్లమీద కొయ్యసుత్తితో కొట్టారు జడ్జీగారు.

పోలీసులు అదివిని ఆ స్త్రీనోరు మూయించారు.

"ఈ కేసులో సాక్ష్యం నాకే సమగ్రమైనదిగా అనిపించడంలేదు. పైగా ఈరోజు నా ఆరోగ్యం కూడా బాగాలేదు. అందువల్ల నేను సరియైన నిర్ణయం తీసుకోలేకపోవచ్చు. కనుక ఈ కేసును వచ్చేనెల పదవతేదీకి వాయిదా వేస్తున్నాను." అంటూ లేచారు జడ్జీగారు.

"ఎంతటి దారుణం చేశాడు. వీడిని ఉరితీయాల్సిందే" అనుకుంటూ వెళ్ళారు



## మిమిక్రీ

మిమిక్రీ ప్రదర్శన ఇస్తోంది సరళ.

రకరకాల కూతలు, అరుపులు అయ్యాక

"ఇప్పుడు రైలు బయలు దేరుతుంది. ఆ శబ్దం కుక్ కుక్" అని సరళ అంటోండగా.

"రైలు బయలుదేరుతోంది ఎక్కండెక్కండి" అని అరిచాడో చిలిపి ప్రేక్షకుడు.

రామని శ్రీనివాస్ (నినుకొండ)

జనం.రంగడికి శిక్షపడే విషయంలో ఎవరికీ అనుమానం లేకపోయింది.

* * *

జడ్జీగారు అకస్మాత్తుగా వ్యాధిగ్రస్థులయ్యారు. అందువల్ల నెలరోజులు సెలవుపెట్టారు. ఈ కారణంగా పైనెల పదవతేదీన విచారణకు రావలసిన రంగడి కేసు కొత్త జడ్జీగారి ముందు వస్తుంది. ఈ లోగా కొత్త జడ్జీగారికి ఒక వ్యక్తి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. మాధవి హత్యకేసులో తాను తిరుగులేని సాక్ష్యం చెప్పగలనని విచారణరోజున స్వయంగా కోర్టుకి హాజరై నిజం చెప్పగలననీ అందులో ఉంది. ఆసక్తికరమైన ఈ పరిణామం ఎంతో సంచలనాన్ని కల్పించింది.

ఆ రోజునే ఈ కేసు తిరిగి విచారణకు వచ్చింది.

కోర్టు హాలు జనంతో క్రిక్కిరిసి పోయింది.

"ఈ కేసులో తామంతట తాము ఎవరైనా ముందుకు వచ్చి సాక్ష్యం చెప్పదలుచుకుంటే చెప్పవచ్చు" అని ప్రకటించారు కొత్త జడ్జీగారు.

కోర్టులో నిశ్శబ్దం ఆవరించింది.

ప్రేక్షకుల గాలరీలోనుంచి ఒక నడివయస్కుడు తల వంచుకుని బోనులోకి వచ్చాడు. ఆయన గడ్డం బాగా మాసి వుంది. జుట్టు బాగా నేరిగి ఉంది.

ఆయన బోనులో ప్రవేశించి తల ఎత్తగానే "అరే... జడ్జి మాధవరావుగారు. మాధవరావుగారూ ఇదేమిటి?" అంటూ ఆశ్చర్యపోసాగారు అందరూ.

కొత్త జడ్జీగారు "ఇదేమిటి?" అంటూ ఆశ్చర్యపోసాగారు అందరూ.

కొత్త జడ్జీగారు "ఇదేమిటి నేను పొరపడడంలేదుకదా! మాధవరావుగారూ... ఏమిటిది!" అని అడిగారు.

"అవును. నేనే మాధవరావునే. నిజాన్ని ఇంకెంతో కాలం దాచలేను. జరిగింది చెప్తాను వినండి.

ఆరోజు జగన్నాథస్వామి రథోత్సవం చూడడానికి నేను వెళ్లాను. ఒక న్యాయమూర్తిగా కాదు. కేవలం మాధవరావుగా... ఒక సామాన్య మానవునిగా వెళ్లాను. విద్యార్థులు ఆడపిల్లల్ని వేధిస్తే "ఈవ్ టీజింగ్"కింద నేరం విచారించి శిక్షించే నేను ఆ రోజున జనం ఆడవాళ్లను పట్టుకొని అసభ్యంగా ప్రవర్తిస్తుంటే వారించకపోగా నేనూ చేయి కలిపాను. అది క్షణికావేశం. జనం ఊపు ఎటుంటే అటు కొట్టుకుపోవలసిందే. దానిని 'మాబ్ సైకాలజీ అనండి. మాబ్ ఇన్ఫ్లుయెన్స్" అనండి. ఆ తర్వాత మాధవిని నలుగురు ఎత్తుకుపోతుండడం చూశాను. ఆమెను రక్షించాలన్న ఉద్దేశంతో వాళ్లని వెంబడించాను. కాని నలుగురిని ఎదిరించే ధైర్యం లేక ఊరుకున్నాను. ఆ పైన నలుగురూ నా కళ్లముందే ఆ అబలను దారుణంగా చెరుస్తుంటే ఏమీ చేయలేక చూస్తూ ఊరుకున్నాను. కాని వాళ్లు చేసింది చూశాక నేనూ ఆవేశం ఆణచుకోలేకపోయాను. ఏది దారుణమైన పరమనీచమైన చర్యగా భావించానో, అదే

నైచ్యానికి [illegible] వాళ్ళు వెళ్ళిపోయాక అచేతనంగా పడున్న ఆమెని నేనూ మానభంగం చేశాను. నా నమ్మకం ప్రకారం అప్పటికి ఆమె స్పృహ కోల్పోయి వుందే కాని చనిపోలేదు. ఆవేశం చల్లారాకా పశ్చాత్తాపంతో ఉడికిపోయాను. ఆమెను రక్షించే ఉద్దేశంతో భుజాన వేసుకుని రోడ్డువైపు రాసాగాను. ఆ సమయానికి అటు ఎవరో తూలుతూ వస్తుంటే చూసి భయపడి ఆమెను అక్కడే నేలమీద పడుకోబెట్టి అక్కడ వుండే ధైర్యంలేక పారిపోయాను. ఆ వచ్చింది రంగడు అన్న విషయం ఈ కేసు విచారణలో తెలుసుకున్నాను. ఈ కేసుని విచారిస్తున్న నేను నిజాన్ని దాచుకోలేక బయటకు చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతున్నాను. జైలుశిక్షనయినా ఇంతకన్నా ఆనందంగా అనుభవించగలను. ఎంత బాధనైనా తట్టుకోగలను కాని నాకూ భాగం ఉన్న నేరంలో నిర్దోషి అయిన రంగడికి శిక్ష పడబోతుంటే తట్టుకోలేకపోయాను. ఒక న్యాయమూర్తిగా ఎందరికో న్యాయం చేసిన నేను ఒక నిరపరాధికి అన్యాయం ఎలా చేయగలను? నేను మౌనంగా వుంటే నా పేరు ప్రతిష్ఠలకి ఎటువంటి కళంకమూ రాదు. రంగడికి శిక్ష పడడంతో కేసు ముగుస్తుంది. ఆ పేదవాడు అప్పీలుకి కూడా పోలేడు. కాని నా మనో న్యాయస్థానం ముందు నేనెప్పుడూ ముద్దాయిగానే వుండిపోతాను. ఆ చిత్రవధని నేను భరించలేను. అందుకే నాకు నేనుగా నా నేరం అందరిముందూ ఒప్పుకుంటున్నాను.

మనిషి పరిస్థితులకు బానిస. సుప్రీంకోర్టులో న్యాయమూర్తి అయినంత మాత్రాన అతను సుప్రీం బీయింగ్ అవుతాడనుకోవడం పొరపాటు. చుట్టూ



## పసికందుల్ని కాపాడండి!

ఒకప్పుడు పిల్లల ఆరోగ్యం విషయంలో ఎవరూ అంతగా శ్రద్ధ తీసికొనేవారు కాదు! అయితే ఈనాడు అనేక రకాల వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉండటంతో చాలామంది పసిపిల్లలు బ్రతికి బట్ట కట్టగల్గుతున్నారు. అయినా ఇంకా ప్రతి సంవత్సరం కనీసం మూడున్నర మిలియన్‌ల మంది పసికందులు ఆటలమ్మ, పొంగు, ధనుర్వాతం వంటి వ్యాధులతో చనిపోతున్నట్టు ప్రపంచ ఆహార సంస్థ తెలియజేస్తోంది. అలాగే పోలియో వ్యాధి వల్ల కూడా రెండు లక్షల డెబ్బై అయిదు వేలమంది చిన్నారులు కన్నుమూస్తున్నట్లు కూడా ఈ సంస్థ తెలియజేస్తోంది! పోలియో వ్యాక్సిన్‌ను కనుగొన్న "జోనాల్డ్ సాల్క్" ఆ మధ్య హైదరాబాద్‌లో సెమినార్‌లో మాట్లాడుతూ... పోలియో వ్యాధితో ఏ ఒక్కరూ చనిపోని రోజు తాను బ్రతికుండగా చూడాలని ఆశపడుతున్నానని అన్నారు! తల్లిదండ్రులు సరైన శ్రద్ధ తీసికొంటే... ఆయన కోరిక ఖచ్చితంగా తీరవచ్చు!

జూపిటర్

నోరూరించే పదార్థాలున్నాపుడు ఐచ్ఛికంగా నోరు కట్టుకోగలవాడే స్థిరచిత్తుడు అవుతాడు. అంతేకాని పూటకి గతిలేనివాడు "నేను విందుభోజనాన్ని ముట్టను" అంటే అది "అందని ద్రాక్షపళ్లు పుల్లన" అన్నట్లే అవుతుంది. అనుభవించే అవకాశం, ఉత్సాహం, శక్తి ఉన్నప్పుడు అనుభవించకుండా ఉండగలిగినవాడే నిగ్రహంగల యోగి అవుతాడు. అంతేకాని "వృద్ధనారీ పతివ్రతా" అన్నట్లు శరీరంలో అన్నీ ఉడిగాక "నేను ఇంద్రియ నిగ్రహం పాటిస్తున్నాను" అంటే అర్థం ఏముంటుంది.

ఆ ఉత్సవం రోజున నేను ఒక సామాన్య మానవుడిని. ప్రతిమనిషిలోనూ మంచీ, చెడూ రెండూ వుంటాయి. ఆ క్షణంలో నాలోని చెడు బయటికి వచ్చింది. దానవుడు వికటాట్టహాసం చేశాడు. ఆ ప్రభావంలో ఆడవారితో అసభ్యంగా ప్రవర్తించాను. ఆఖరికి అసహాయురాలైన అబలని స్పృహలేని స్థితిలో వుందన్న ఇంగితంకూడా లేకుండా చెరిచాను. ఆ క్షణంలో నాలోని దానవత్వం పరాకాష్ఠకు చేర్చింది.

అయితే ఆవేశం చల్లారాక నాలోని మానవత్వం తలయెత్తింది. మానవుడు మేల్కొన్నాడు. పశ్చాత్తాపంతో కుమిలిపోయాను. ఆ కృత్యానికి బలి అయిపోయిన మాధవిని తిరిగి బ్రతికించలేను. ఆమె కన్నవారి కడుపు శోకం తీర్చలేను. కాని నా పాపానికి పరిహారంగా ఒక నిర్దోషిని రక్షించి అతని కుటుంబాన్ని కాపాడగలుగుతున్నాను. అదే మం[illegible]దా, అధికారం, స్థానం—ఇవన్నీ అతనిలోని అసలు రూపాన్ని కప్పి వుంచే ముసుగులు. వాటికి దూరంగా వున్నపుడు ఆ ముసుగులు తొలగిపోయి అసలు రూపం బయటపడుతుంది. నిప్పును తెలిసి ముట్టుకున్నా, తెలియక ముట్టుకున్నా కాలుతుంది. అందువల్ల నా పాపానికి అది ఏ పరిస్థితుల్లో చేసినా శిక్ష అనుభవింపక తప్పదు. న్యాయపీఠంమీద కూర్చునే అర్హత దోషినైన నాకు లేదు. అందుకే ఆ స్థానం నుంచి దిగి వచ్చి ముద్దాయిగా న్యాయస్థానంలో నుంచున్నాను. నాకు తగిన దండన విధించవలసిందిగా కోర్టువారిని కోరుతున్నాను" అంటూ ముగించారు మాధవరావుగారు.

కోర్టులో కాలం గడ్డకట్టిందా అన్నంత నిశ్శబ్దం అలముకుంది. నివ్వెరపోయిన కొత్త జడ్జిగారు తెప్పరిల్లాక అన్నారు.

"— మాధవరావుగారు చెప్పినట్లు ప్రతిమనిషిలోనూ మంచీ చెడూ రెండూ వుంటాయి. క్షణికావేశంలో పరిస్థితుల ప్రాబల్యం వల్ల మాధవరావుగారిలోని దానవుడుపైకి వచ్చి అకృత్యాలు చేశాడు. అట్టి పరిస్థితుల్లో ఎవరైనా అలాగే చేస్తారేమో! సంస్కార హృదయుడైన మాధవరావుగారు మాత్రం తన తప్పు తెలుసుకొని పశ్చాత్తాపం చెందారు. ఫలితంగా ఆయనలోని మానవుడు మేల్కొన్నాడు. ఆయన భావి జీవితాన్ని నాశనం చేసేట్టిదైనా నిప్పులాంటి నిజాన్ని బయటకి చెప్పించి నిర్దోషిని కాపాడేటట్లు

చేశాడు. అయితే ఒకటిమాత్రం నిజం. మాధవరావుగారు చెప్పినట్లు తెలిసి ముట్టుకున్నా తెలియక ముట్టుకున్నా నిప్పు కాల్చుతుంది. అలాగే చట్టం కూడాను. తెలిసి చేసినా తెలియక చేసినా ఏ పరిస్థితులలో చేసినా నేరం నేరమే. అందుకే శిక్ష అనుభవించక తప్పదు. న్యాయంముందు చట్టంముందు అందరూ సమానులే. అందువల్ల ఆయన శిక్ష అనుభవించక తప్పదు. అయితే కేసులోని పూర్వాపరాలు విచారించి ఆయనకు ఏ సెక్షన్ క్రింద ఏ శిక్షను విధించాలో క్షుణ్ణంగా పరిశీలించాక, జ్యూరీల అభిప్రాయాన్నికూడా పరిగణనలోకి తీసుకుని ఒక నిర్ణయం గైకొనవలసి వుంటుంది. బుద్ధిపూర్వకంగా మానభంగం చేస్తే యావజ్జీవ కారాగారశిక్షకూడా విధించవచ్చు. ఇతర పరిస్థితులలో పదేళ్లవరకు కఠిన జైలుశిక్షను వేయవచ్చు. మాధవరావుగారి కేసును ఫుల్ బెంచ్‌కి నివేదించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. కేసులో కొత్త వివరాలు తెలియడంతో అసలు నేరస్థులను పట్టుకోవడానికి చర్యలు తీసుకోవలసిందిగా పోలీసు శాఖను ఆదేశిస్తున్నాను. ఇప్పటికి ఈ కేసును వాయిదా వేస్తున్నాను" అంటూ ముగించారు.

బోనులోకి ప్రవేశించినపుడు అవమానభారంతో, ఆవేదనతో తల ఎత్తుకోలేని మాధవరావుగారు నిజం చెప్పేశాక అమితమైన మానసిక ప్రశాంతతో, సంతృప్తితో ధైర్యంగా తల ఎత్తుకుని బోనునుంచి దిగారు. జగన్నాథ రథచక్రాలకింద పడి ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోతుంటారు. మాధవీ, మాధవరావుగారు కూడా ఆ విధంగా నలిగిపోయినవారే.

*

